



కలెక్టరేట్ వద్ద కోలాటం ఆడుతున్న అంగన్‌వాడీలు

మాతో పెట్టుకుంటే అంతమే..!

ప్రభుత్వానికి అంగన్‌వాడీల హెచ్చరిక



అమ్మవారి వేషధారణతో నిరసన

అనంతపురం విద్య, జనవరి 1: తమ సమస్యలను పరిష్కరించకుంటే జగన్ ప్రభుత్వం పాలిట కాళికలుగా మారి, అంతమొందిస్తామని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు హెచ్చరించారు. కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీ యూనియన్ నేత అమ్మవారి వేషధారణలో నిరసన తెలిపారు. అమ్మవారికి అంగన్‌వాడీలు రెండువైపులా వేప కొమ్మలు పట్టుకొని ఉండగా, త్రిశూలం ధరించిన దుర్గమ్మ సీఎం జగన్‌నుఅంతం చేస్తున్నట్లు ప్రదర్శించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద కూడలిలో కట్టెల కోలాటం ఆడుతూ నిరసన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 21వ రోజు సమ్మె కొనసాగింది. శింగనమల తహసీల్దారు కార్యాలయం వద్ద కబడ్డీ ఆడుతూ, కూడేరు తహసీల్దారు కార్యాలయం వద్ద ఆటపాటలతో నిరసన తెలిపారు. ఉరవకొండ, పామిడి, తాడిపత్రి, కూడేరు, శింగనమల, డి హీరేహాళ్, కణేకల్లు, గుంతకల్లు, గుత్తి తదితర మండలాల్లో నిరసనలు కొనసాగించారు.

ప్రభుత్వానికి చెప్పండి..!

ప్రజాప్రతినిధులకు మున్సిపల్ కార్మికుల వినతి



ఎమ్మెల్యేకు పండు ఇచ్చి సమస్య వివరిస్తున్న మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు

అనంతపురం క్రైం, జనవరి 1: జిల్లాలో మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం ఏడో రోజుకు చేరింది. సీఐటీయూ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగభూషణం, అనంతపురం జిల్లా అధ్యక్షుడు ఏటీఎం నాగరాజు ఆధ్వర్యంలో అన్ని మున్సిపాలిటీ కార్యాలయాల ఎదుట కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నివాసానికి ర్యాలీగా వెళ్లి ఆయనకు ఒక పండు, ఒక పువ్వు అందజేశారు. ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలు తీసుకెళ్లాలని, రాష్ట్ర నాయకత్వంతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపేలా చూడాలని కోరారు. గుత్తి, కళ్యాణదుర్గం, రాయదుర్గం పట్టణాల్లో మున్సిపల్ ఛైర్మన్‌లను కలిసి పండు, పువ్వు అందజేశారు. గుంతకల్లు పట్టణంలో కార్మికులు ఒంటికాలిపై నిలబడి నిరసన తెలిపారు. తాడిపత్రిలో మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటనారాయణ, ముత్తుజ, గుర్రాజ, స్వామి, తిరుమలేష్, నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

మావయ్యా.. రెగ్యులర్ చెయ్యవయ్యా..!

జగన్ చిత్రపటానికి సమగ్ర శిక్ష ఉద్యోగుల పిల్లల వినతి



జగన్ చిత్రపటానికి వినతిపత్రం ఇస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగులు

అనంతపురం విద్య, జనవరి 1: 'మావయ్యా- మా అమ్మ, నాన్న ఉద్యోగాలను రెగ్యులర్ చెయ్యండి. ఇచ్చిన మాటను నిలబెట్టుకోండి' అని సమగ్ర శిక్ష ఉద్యోగుల పిల్లలు సీఎం జగన్ చిత్రపటానికి వినతి పత్రాలు అందించారు. జిల్లా వ్యాప్తంగా సమగ్రశిక్ష ఉద్యోగుల సమ్మె 13వ రోజు కొనసాగింది. కలెక్టరేట్ వద్ద ఉద్యోగులు నిరసన తెలిపారు. సమ్మె శిబిరానికి తల్లిదండ్రులతో వచ్చిన పలువురు చిన్నారులు సీఎం జగన్ చిత్రపటానికి వినతిపత్రాలు అందించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు తమ తల్లిదండ్రులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సమగ్రశిక్ష ఉద్యోగులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసనలు కొనసాగించారు. జనసేన మహిళా విభాగం రాయలసీమ కో ఆర్డినేటర్ పెండ్యాల్య శ్రీలత, పీడీ అండ్ పీఈటీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అక్కులప్ప తదితరులు ఉద్యోగులకు మద్దతు తెలిపారు. ఎన్నికల ముందు ఒక మాట.. అధికారంలోకి వచ్చాక ఒక మాట మాట్లాడటం సరికాదని జగన్‌ను విమర్శించారు. ఉద్యోగులను ఇచ్చిన హామీ మేరకు వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సమగ్రశిక్ష ఉద్యోగుల జేఏసీ జిల్లా చైర్మన్ విజయ్, నాయకులు అంబరీష్, మోహన్‌బాబు, అంజనారాజు, రాజారెడ్డి భాస్కర్, దాదావలి, నారాయణరెడ్డి, ఆంజనేయులు, సాయి, రాజశేఖర్, నాగరత్న, కమల కుమారి, సునీత తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగులు

సందడే.. సందడి..!

- టీడీపీ నేతల ఇళ్లకు భారీగా శ్రేణులు
- నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ
- ఎన్నికల నేపథ్యంలో శ్రేణుల్లో జోష్



● రామగిరి మండలం వెంకటాపురంలో పరిటాల సునీత, శ్రీరామ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు



● రాయదుర్గంలో కాలవ శ్రీనివాసులుకు గజమాలతో శ్రేణుల శుభాకాంక్షలు



● పీఏసీ చైర్మన్ పయ్యావుల కేశవ్‌కు నోటు పుస్తకాలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న పార్టీ శ్రేణులు, అభిమానులు



● మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరికి శుభాకాంక్షలు తెలుపుతున్న పార్టీ శ్రేణులు, అభిమానులు



● బుక్కరాయసముద్రంలో బండారు శ్రావణిశ్రీకి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



● కళ్యాణదుర్గంలో ఉమామహేశ్వరనాయుడుకు కేక్ తినిపిస్తున్న నాయకులు, కార్యకర్తలు

అనంతపురం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడుకలు తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో ఎన్నికల జోష్‌ను నింపాయి. శుభాకాంక్షలు తెలిపేందుకు శ్రేణులు తరలిరావడంతో పార్టీ ముఖ్య నాయకుల ఇళ్లు సోమవారం సందడిగా మారాయి. త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నూతన సంవత్సర వేడుకలకు ప్రాధాన్యం కనిపించింది. వేడుకల నేపథ్యంలో నాయకుల ఇళ్ల వద్ద భోజనాలను ఏర్పాటు చేశారు.



● అనంతపురం నగరంలో పీఏసీ ఛైర్మన్, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, మాజీ మంత్రులు పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యేలు బీకే పార్థసారధి, వైకుంఠం ప్రభాకర్ చౌదరి, శింగనమల నియోజకవర్గ ఇన్‌చార్జి బండారు శ్రావణి శ్రీ, మాజీ ఎమ్మెల్యే గొనుగుంట్ల సూర్యనారాయణ టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ఆయా నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పుష్పగుచ్ఛాలు, పూల మొక్కలు అందించి, గజమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

● టీడీపీ మైనార్టీ రాష్ట్ర నాయకులు కేఎం జకీవుల్లా, గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ గౌస్‌మొద్దీన్, మాజీ మేయర్ స్వరూప, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఆదెన్న, టీడీపీ రాష్ట్ర కా ర్యదర్శి, టౌన్ బ్యాంక్ అధ్యక్షుడు జేఎల్ మురళీ, టీడీపీ సీనియర్ నాయకులు బాంబేడయింగ్ నాగన్న తదితరులకు పార్టీ శ్రేణులు, అభిమానులు పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

● జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఇన్‌చార్జిల ఇళ్ల వద్ద పండుగ వాతావరణం నెలకొంది. తాడిపత్రిలో మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి, నియోజకవర్గం ఇన్‌చార్జి జేసీ అస్మిత్‌రెడ్డి, కళ్యాణదుర్గం నియోజకవర్గ ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి, గుంతకల్లులో మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వెంకటశివుడు యాదవ్, శింగనమలలో టూమెన్ కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు తదితరులకు నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.



● గుంతకల్లులో జితేంద్రగౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మహిళా నేతలు



● తాడిపత్రిలో చిన్నారుల నడుమ కేక్ కట్ చేస్తున్న జేసీపీఆర్

జనసేన నేతలకు శుభాకాంక్షలు

జనసేన నేతలకు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యక్రమాల నిర్వహణ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, జనసేన రాయలసీమ రీజనల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలతకు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు అందించి, గజమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి శైలజనాథ్‌కు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.



● జనసేన నాయకుడు భవాని రవికుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మహిళలు



● కేక్ కట్ చేస్తున్న జనసేన నాయకురాలు పెండ్యాల శ్రీలత



● గోనుగుంట్ల సూర్యనారాయణకు శుభాకాంక్షలు తెలుపుతున్న, నాయకులు, కార్యకర్తలు

కంపు కంపు..!

- దుర్గంధభరితంగా మున్సిపాలిటీలు
- అనంతలో పరిస్థితి మరింత అధ్వానం
- మున్సిపల్ కార్మికుల సమ్మెతో సమస్యలు

అనంతపురం క్రైం, జనవరి 1: మున్సిపాలిటీల పేరు చెబితే మొదట గుర్తొచ్చేది అపరిశుభ్రత. రోడ్ల పక్కన చెత్త కుప్పలు, రోడ్లమీద డ్రైనేజీ నీరు, వాటిలో పందుల ఆవాసం. సాధారణ సమయాల్లోనే పరిస్థితి ఇలా ఉంటే.. ఇక పారిశుధ్య కార్మికులు సమ్మెలోకి వెళితే ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. అనంతపురం కార్పొరేషన్‌తో పాటు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లోనూ పారిశుధ్య సేవలు స్తంభించాయి. మున్సిపల్ పారిశుధ్య కార్మికులు సమ్మెలో ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు వారం రోజులుగా సమ్మె చేస్తున్నారు. ప్రభుత్వంతో చర్చలు సఫలమైతేనే కార్మికులు సమ్మె విరమిస్తామని అంటున్నారు. ఇదివరకే ఒకసారి జరిపిన చర్చలు విఫలమయ్యాయి. ఈ వారం మరోసారి చర్చలు జరపనున్నారు. మరోసారి విఫలమైతే పరిస్థితి మరింత దారుణంగా మారుతుంది. చెత్త పేరుకుపోయి, మురుగు కాలువల్లో పూడిక తీయకపోతే రోగాల బారిన పడతామని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

అంతటా చెత్త కుప్పలే..

జిల్లాలోని మున్సిపాలిటీలు చెత్తదిబ్బలుగా మారాయి. దుర్గంధభరితంగా మారాయి. అనంతపురం నగరపాలిక, గుంతకల్లు, తాడిపత్రి, గుత్తి, కళ్యాణదుర్గం, రాయదుర్గం మున్సిపాలిటీల్లో చెత్త పేరుకుపోయింది. అనంతపురం



పాతూరులోని ఓ వీధిలో చెత్త దిబ్బ

నగరంలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. చెత్త తొలగింపు, ఇంటింటి చెత్త సేకరణ స్తంభించడంతో ఇళ్ల నుంచి చెత్త రోడ్లపైకి వస్తోంది. ఎక్కడ పడితే అక్కడ పడేస్తున్నారు. అక్కడక్కడ ఉన్న డంపర్‌బిన్స్ నిండిపోయాయి. అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నా కార్మికులు అడ్డు తగులుతున్నారు. చెత్తను తరలించే ప్రైవేట్ వాహనాలను అడ్డుకుంటున్నారు. నగరంలోని జీసస్‌నగర్, విద్యుత్‌నగర్, సాయినగర్ ఏడోక్రాస్, అశోక్‌నగర్, పాతూరు పవర్ ఆఫీస్, పాతూరు బసవన్న కట్ట, పాతూరు గాంధీబజార్, గుత్తిరోడ్డు ఆంధ్రాబ్యాంకు సమీపంలో, నీరుగంటి వీధి తదితర ప్రాంతాల్లో చెత్త పేరుకుపోయింది. నడిమివంక, మరువవంకలోని ప్రధాన మురుగు కాలువల్లో పూడిక తీయకపోవడంతో మొక్కలు మొలిచాయి. తాడిపత్రి, గుంతకల్లు, గుత్తి పట్టణాల్లో చెత్తకుప్పల్లో పందుల సంచారంతో జనం బెంబేలెత్తుతున్నారు. కళ్యాణదుర్గం, రాయదుర్గం మున్సిపాలిటీల్లో చెత్త దుర్వాసనకు ముక్కు మూసుకుని వెళ్లాల్సి వస్తోంది.



నగరంలోని డీసీఎంఎస్ రోడ్డులో పేరుకుపోయిన చెత్త



గుల్జార్‌పేటలోని ఎక్సైజ్ ఆఫీస్ ఎదుట నిల్వ ఉన్న మురుగునీరు

చర్చలు ఫలించేనా..?

సమ్మెలకు వెళ్లిన పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికులు పట్టు విడవడంలేదు. తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని, సమానపనికి సమాన వేతనం అమలు ఇవ్వాలని, జీఓ ఎంఎస్ నంబర్లు 7, 1615 అమలు చేయాలని, బకాయి ఉన్న డీఏలు, ఇంక్రిమెంట్‌లు ఇవ్వాలని, ఎస్ఎంఆర్ కార్మికులను పర్మినెంట్ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. మలేరియా, గ్యార్బేజ్, కొవిడ్ కార్మికులను ఆప్కోస్‌లో చేర్చి రూ.18,500 వేతనం ఇవ్వాలని కోరుతున్నారు. ఈ డిమాండ్లలో ప్రభుత్వం ఎన్నింటికి ఒప్పుకుంటుంది, యూనియన్ నాయకులు ఎన్నింటికి సమ్మతిస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ సమస్య పరిష్కారం అయ్యేదాకా చెత్తను, కంపును భరించాల్సిందేనా అని జనం ప్రశ్నిస్తున్నారు.



ఇద్దరు విద్యుత్ ఉద్యోగుల తొలగింపు

● మరొకరి తొలగింపునకు రంగం సిద్ధం



ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనం

విడపనకల్లు, జనవరి 1: రైతులకు అక్రమంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు అందించిన ఇద్దరు అధికారులను విధుల నుంచి ఆ శాఖ రాష్ట్ర అధికారులు తొలగించినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. మండలంలో విద్యుత్ అధికారుల అవినీతిపై ఆంధ్రజ్యోతిలో 2021 ఆగస్టు 6న డబ్బులిచ్చుకో.. ట్రాన్స్‌ఫార్మర్ తీసుకో..! శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై రాష్ట్ర విద్యుత్‌శాఖ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేసి పాల్తూరు సబ్ స్టేషన్ పరిధిలోని ఇద్దరు సిబ్బందిని పూర్తిగా విధుల నుంచి తొలగించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. పాల్తూరు పరిధిలో వందల కొద్దీ ట్రాన్స్‌ఫార్మర్లను కర్ణాటక, వివిధ ప్రాంతాల నుంచి ప్రైవేటుగా తెప్పించి నేరుగా రైతుల నుంచి డబ్బు వసూలు చేసి అక్రమ కనెక్షన్లు ఇచ్చారు. ఎక్కడ చూసినా అక్రమ విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేశారు. దీనిపై స్పందించిన ఉన్నతాధికారులు విచారించి ఇద్దరు సిబ్బందిని విధుల నుంచి తొలగించినట్లు సమాచారం. మరో అధికారిని కూడా తొలగించేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలిసింది.

ఆస్పత్రిలో యువకుల వీరంగం..

● కేసు నమోదు చేసిన పోలీసులు

ధర్మవరం, జనవరి 1: నూతన సంవత్సరం సందర్భంగా కొందరు యువకులు ఆదివారం రాత్రి మద్యం సేవించి ప్రభుత్వాస్పత్రిలో వీరంగం సృష్టించి ఫర్నిచర్‌ను ధ్వంసం చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఐ మహమ్మద్ రఫి తెలిపిన వివరాల మేరకు... వినయ్‌గౌడ్ అనే యువకుడు మరికొందరు కలిసి మద్యం తాగి బైకు నుంచికింద పడి తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారు ప్రభుత్వాస్పత్రికి వెళ్లి తక్షణమే వైద్యం అందించాలని డిమాండ్ చేస్తూ వైద్యులపై చిందులేయడంతో పాటు ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. విధుల్లో ఉన్న డాక్టర్ చంద్రిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు వినయ్‌గౌడ్, మరికొందరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి


రమేశ్ (ఫైల్)

చెన్నేకొత్తపల్లి, జనవరి 1: మండలంలోని మేడాపురంలో తలారి రమేశ్ (40) విద్యుదాఘాతానికి గురై సోమవారం మరణించాడు. ఉదయం ఇంటివద్ద వైర్‌పై బట్టలు ఆరవేస్తుండగా.. స్టే వైర్ ద్వారా విద్యుత్ సరఫరా కావడంతో ఈ ప్రమాదం జరిగింది. విద్యుదాఘాతంతో ఒక్కసారి కుప్పకూలిన అతన్ని కుటుంబసభ్యులు వెళ్లి పరిశీలించగా.. అతను అప్పటికే మరణించినట్లు గుర్తించారు. తలారి రమేశ్ భార్య రామాంజినమ్మ మేడాపురం ఎంపీటీసీ-2. వీరికి ఒక కుమార్తె. మృతదేహాన్ని పోలీసులు ధర్మవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

రూ.లక్ష ఆర్థిక సాయం: తలారి రమేశ్ మృతి విషయం తెలుసుకున్న కనగానపల్లి మండలం రాంపురం గ్రామానికి చెందిన ప్రొఫెసర్ రాజేశ్ మేడాపురం గ్రామానికి చేరుకుని భౌతికకాయానికి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. రామాంజినమ్మకు రూ.లక్ష చెక్కును అందజేశారు.

8 వరకు పింఛన్ల పెంపు వారోత్సవాలు

అనంతపురం టౌన్, జనవరి 1: జిల్లాలో ఈనెల నుంచి పింఛన్లు పెంచామని, ఇందుకోసం 8వతేదీ వరకు పింఛన్ల పెంపు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టరు గౌతమి తెలిపారు. జిల్లాలో 2,31,513 మంది లబ్ధిదారులకు రూ.2,750 నుంచి రూ.3వేలకు పెంచినట్లు తెలిపారు. ఈ మేరకు పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కొత్తగా జిల్లాలో 5,234 పింఛన్లు మంజూరు చేయడం జరిగిందని వీరికి సొమ్ము అందజేస్తామన్నారు. మొత్తం మీద 2,93,493 పింఛన్లకుగాను రూ87.92కోట్లు విడుదలయ్యాయన్నారు. పెంచిన పింఛన్ సొమ్ము పంపిణీ ముగిసేవరకు అన్నిమండలాలు, పట్టణ ప్రాంతాల్లో ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

ప్రజాసంక్షేమమే ధ్యేయం: జేసీపీఆర్



తాడిపత్రి, జనవరి1: బాంబులు కాదు... ప్రజల సంక్షేమమే ధ్యేయం. వారి భవిష్యత్తుకు పూలబాట వేయాలని రాజకీయ నాయకులకు మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి సూచించారు. పట్టణంలోని స్థానిక నివాసంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కొందరు నాయకులు కొడతాం, నరుకుతాం అంటూ ప్రతీకారంతో రగిలిపోతున్నారని, అది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. తమను నమ్ముకున్న ప్రజలకు చేతనైనంత సాయం చేయాలని కోరారు. 2024లో అనేక రకాల విప్లవాత్మక మార్పులు వస్తాయన్నారు. ప్రజారంజకంగా పాలించే టీడీపీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. ప్రజావ్యతిరేకంగా పని చేస్తున్న వైసీపీకి భంగపాటు తప్పదన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో ప్రజలు చాలా తెలివైనవారు అన్నారు. నియోజకవర్గంలో ప్రజల సంక్షేమం కోసం తనవంతుగా అహర్నిశలు కృషి చేస్తున్నానన్నారు. తాను చేస్తున్న అభివృద్ధికి ప్రజల అండదండలు ఉండటం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు.

రివర్స్ గేమ్

● ఎవరి కోసం ఈ ఆటలు?
● వలంటీర్లు, విద్యార్థులే క్రీడాకారులట
● ఆడుదాం...అభాసుపాలు
● వెలవెలబోతున్న క్రీడామైదానాలు
● ఆసక్తి చూపని అసలైన ఆటగాళ్లు
● రూ.కోట్లు ప్రజాధనం వృథా


ఓ వైపు విద్యార్థినులు.. మరోవైపు వలంటీర్లు


నాసిరకం షటిల్‌బ్యాట్లు


పీటీసీలో క్రీడాకారులు లేక కుర్చీలు ఇలా ఖాళీ

అనంతపురం క్లాక్‌టవర్, జనవరి 1: యువతను దగా చేస్తున్న ప్రభుత్వం. క్రీడల పేరుతో మభ్యపెడుతున్న వైనం. ఎన్నికల కోసం సీఎం జగన్ తీసుకువచ్చిన ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలు అభాసుపాలైంది. ఎవరి మెప్పు కోసం ఇదంతా చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి. ఓ వైపు క్రీడా కోచ్‌లు, పీడీ-పీఈటీల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. పోటీలలో విజేతల సర్టిఫికెట్లు, పతకాలు ఎటువంటి ఉపయోగం లేవని సీఎం జగనే సాక్షాత్తు ప్రకటించి మరి రూ.కోట్లాది నిధులు ఎందుకు వృథా చేస్తున్నారని యువత ప్రశ్నిస్తోంది. క్రీడా మైదానాల్లో క్రీడాకారులు లేక ఓ వైపు వలంటీర్లు, మరోవైపు వైసీపీ కార్యకర్తలు, విద్యార్థులతో ఆటలాడిస్తున్నారు. అసలైన, అర్హులైన క్రీడాకారులు ఆడుదాం ఆంధ్రా పోటీల పట్ల నిరాసక్తి చూపుతున్నారు. రూ.కోట్లు వెచ్చించినా నాసిరకం క్రీడా కిట్లతో మభ్యపెడుతున్నారు. మరోవైపు టీషర్టులు వచ్చినా అశోక్‌నగర్‌లోని డీఎస్ఏ ఇండోర్ స్టేడియంలోనే ఉంచారు. ఇంతవరకు క్రీడాకారులకు అందించింది లేదు. మరోవైపు రూ.కోట్లు ఖర్చు పెడుతున్నామని ప్రభుత్వాలు ప్రచారార్భాటాలు చేస్తున్నప్పటికీ మైదానాల్లో కనీస వసతులు మంచినీరు, నీడ, ఇతర వసతులు లేక అరకొరగా వచ్చిన క్రీడాకారులు నానా అవస్థలు పడుతున్నారు. ప్రోగ్రాం రూపొందించేందుకు కోచ్‌లు, పీఈటీ-పీడీలను ఉపయోగించిన ప్రభుత్వం ఆటల నిర్వహణకు అవగాహన లేని సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లను ఉపయోగించి రివర్స్‌గేమ్ ఆడుతోంది.


అంపైర్లుగా సచివాలయ ఉద్యోగులు

రివర్స్ గేమ్

రాష్ట్ర ప్రభుత్వం మొదటి నుంచి రివర్స్ గేర్‌లోనే వెళ్తోంది. అదే ఆనవాయితీని ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలలో కొనసాగిస్తోంది. పోటీల్లో అసలైన క్రీడాకారులకు అవకాశం ఇవ్వకుండా వలంటీర్లు, వైసీపీ కార్యకర్తలు, విద్యార్థులనే ఆటలాడిస్తున్నారు. ఓవైపు ఇలా బలవంతంగా ఆడిస్తుండగా, మరో వైపు మైదానాల్లో క్రీడాకారులు లేక వెలవెలబోతున్నాయి. ఆడుదాం ఆంధ్రా ప్రోగ్రాంకు సంబంధించి వివరాల నమోదుకు సాధారణంగా గ్రామ-వార్డు సచివాలయ ఉద్యోగులను వినియోగించాలి. క్రీడా పోటీల నిర్వహణకు కోచ్‌లు, పీడీ-పీఈటీలను వినియోగించాలి. అయితే వైసీపీ ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వినియోగిస్తోంది. ప్రోగ్రాం రూపొందించేందుకు కోచ్‌లు, పీడీ-పీఈటీలను వినియోగించిన ప్రభుత్వం, ఆటల నిర్వహణకు ఇతరులను వినియోగించడం రివర్స్ గేమ్‌లో వెళ్తోంది.

వలంటీర్లు, విద్యార్థులే క్రీడాకారులట!

ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలకు రిజిస్ట్రేషన్‌లు ఫుల్... ఆడేవారు నిల్ అన్న చందంగా మారింది. ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రభుత్వం ప్రచారాస్త్రంగా ఎంచుకుంది. ఈ నేపథ్యంలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో భాగంగా నీలం సంజీవరెడ్డి పీటీసీ మైదానంలో కబడ్డీ పోటీలకు క్రీడాకారులు లేక ఓ వైపు విద్యార్థినులు, మరోవైపు వలంటీర్లను పెట్టి ఆడించారు. జిల్లా కేంద్రంలోని పీటీసీ, ఆర్ట్స్ కళాశాల, న్యూటౌన్ బాలుర జూనియర్ కళాశాల మైదానాల్లో నిర్వహించిన క్రికెట్ పోటీలు విచిత్రంగా సాగాయి. క్రీడాకారులు లేక మైదానాలు ఖాళీగా దర్శనమిచ్చాయి. సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఓ వైపు క్రీడాకారులుగా మరోవైపు అంపైర్లు, స్కోరర్లుగా దర్శనమిచ్చారు. ఇక క్రీడాకారులకు ఎటువంటి జెర్సీలు, షూలు లేకుండా షరా మామూలే అనిపించేశారు.

ఎవరి కోసం ఈ ఆటలు?



ఆడుదాం ఆంధ్రా అంటూ ఎవరి కోసం ఈ క్రీడా పోటీలు? క్రీడాకారులు లేకుండా ఆటల పోటీలు నిర్వహించడం ఎక్కడా చూడలేదు. ఉపయోగపడని సర్టిఫికెట్లు, పతకాలు ఎవరి కోసం? క్రీడాకారులకు అవకాశం లేకుండా ఇతరుల కోసమే చేపడుతున్నారు. వెంటనే ప్రభుత్వం అర్హులైన అసలైన క్రీడాకారులకు అవకాశాలు కల్పించాలి. ఇదంతా కేవలం ప్రచారం కోసం చేస్తున్నారని తెలుస్తోంది. యువతను మోసం చేస్తున్న ప్రభుత్వంపై కచ్చితంగా పోరాడాల్సిన సమయం వచ్చింది.

\- వెన్నెల, క్రీడాకారిణి

ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారు



ఆడుదాం ఆంధ్రా అంటూ క్రీడా పోటీలతో వైసీపీ ప్రభుత్వం రూ.కోట్లాది నిధులను దుర్వినియోగం చేస్తోంది. జిల్లాలో ఈ పోటీలకు రూ.10కోట్లు వరకు ఖర్చు చేస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రతిష్ఠలు తీసుకువచ్చిన క్రీడాకారులను విస్మరిస్తున్న ప్రభుత్వ వైఖరి మారాలి. ప్రతిభగల క్రీడాకారులను ప్రోత్సాహించేలా పతకాలు అందజేసి, నగదు ప్రోత్సాహకాలు ఇవ్వాలి.

\- కుళ్లాయిస్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి

ప్రభుత్వం ఎన్నికల స్టంట్



ఎన్నికలు సమీపిస్తుండడంతోనే ప్రచారార్భాటం కోసం సీఎం జగన్ తన అధికారమదంతో ఆడుదాం ఆంధ్రా అంటూ యువతను మభ్యపెడుతున్నారు. ఈ పోటీల్లో క్రీడాకారులు లేరు. అంతా వలంటీర్లు, వైసీపీ కార్యకర్తలే. ఎక్కడ చూసినా జగన్ బొమ్మలతో నాసిరకం క్రీడా కిట్లు ఇచ్చారు. అది కూడా ఎమ్మెల్యేలు ఎవరికి చెబితే వారికే ఇచ్చారు. అసలైన, అర్హులైన క్రీడాకారులను కించపరిచేలా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. వెంటనే ఈ పోటీలను నిలిపివేయాలి.

\- సంతోష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి

తాగేశారు..!

● న్యూ ఇయర్ వేడుకల్లో మద్యం మత్తులో యువత
● ఉమ్మడి జిల్లాలో ఒక్క రోజులో రూ.7.46 కోట్ల విక్రయాలు



అనంతపురం అర్బన్, జనవరి 1: నూతన సంవత్సరం వేడుకల్లో మద్యం మత్తులో యువత మునిగి తేలింది. స్నేహితులతో కలిసి తాగి ఊగారు. 2024 నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ కొందరు అర్ధరాత్రి కేక్‌లు కట్ చేసుకొని సంబరాలు చేసుకోగా, ఎక్కువ శాతం యువత మద్యం, విందు పార్టీలు చేసుకొని మత్తులో మునిగితేలారు. ప్రభుత్వ మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు మద్యం ప్రియులతో కిటకిటలాడాయి. అర్ధరాత్రి 1 గంట దాకా బార్ అండ్ రెస్టారెంట్ల నిర్వహణకు అనుమతించడంతో అప్పటి దాకా మద్యం ప్రియులు అక్కడే గడిపారు. నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తున్నామన్న పేరుతో సాధారణంగా తాగే స్థాయి కంటే కొంచెం ఎక్కువగానే మందు తాగారు. గత నాలుగేళ్లకంటే ఈసారి ఎక్కువగా మద్యం తాగేశారు. అనంతపురం జిల్లాలో 2023 సంవత్సరం ఆఖరు రోజు ఆదివారం రూ.5కోట్లు విలువైన మద్యం, బీర్లు తాగేశారు. సత్యసాయి జిల్లాలో 2.46 కోట్లు విలువైన మద్యం, బీర్లు తాగారు. ఉమ్మడి జిల్లాలో ఒక్కరోజులో రూ.7.46 కోట్లు విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. 2022 సంవత్సరం ఆఖరు రోజు అనంత జిల్లాలో రూ.4.43 కోట్లు విలువైన మద్యం, బీర్లు తాగేశారు. సత్యసాయి జిల్లాలో రూ.2.12 కోట్ల విలువైన మద్యం, బీర్లు తాగేశారు. ఉమ్మడి జిల్లాల్లో మొత్తం రూ.6.55కోట్లు విలువైన లిక్కర్, బీర్లు తాగారు. గతంతో పోలిస్తే ఈసారి రూ.91 లక్షల మద్యాన్ని ఎక్కువగా తగినట్లు ఎక్సైజ్ అధికారుల రికార్డులు స్పష్టం చేస్తున్నాయి.

అనంత జిల్లాలో ఏటా డిసెంబరు 31న మద్యం విక్రయాలిలా..

ఏడాది	లిక్కర్ కేస్‌లు	బీర్ కేస్‌లు	మొత్తం విలువ (రూ.కోట్లలో)
2019	4054	2738	37656760
2020	2626	1675	33313470
2021	3596	2099	41434640
2022	3720	2262	44356010
2023	3888	2766	50000000

శ్రీసత్యసాయి జిల్లాలో మద్యం విక్రయాలిలా..

ఏడాది	లిక్కర్ కేస్‌లు	బీర్ కేస్‌లు	మొత్తం విలువ (రూ.కోట్లలో)
2019	2098	2005	19923160
2020	1371	1023	17561570
2021	1828	1160	20707170
2022	1870	1387	21260340
2023	1880	1415	24600000

గతంతో పోలిస్తే పెరిగిన విక్రయాలు

నాలుగేళ్లతో పోలిస్తే 2023 సంవత్సరం ఆఖరు రోజు మద్యం విక్రయాలు ఎక్కువగా జరిగాయి. ఆదివారం ఉదయం నుంచి అర్ధరాత్రి దాకా ఉమ్మడి అనంత జిల్లాలో ఒక్క రోజులో రూ.7.46 కోట్లు విలువైన మద్యం విక్రయాలు జరిగాయి.

\- రామమోహన్‌రెడ్డి, ఐఎంఎల్ డిపో మేనేజర్

మమ్మల్ని ఎందుకు తొలగించారు?

● ఎంపీడీవోను నిలదీసిన వలంటీర్లు


ఎంపీడీవో రామచంద్రకు వినతిపత్రం ఇస్తున్న వలంటీర్లు

బెళుగుప్ప, జనవరి 1: గత నాలుగున్నరేళ్ల ప్రభుత్వ పథకాలను పార్టీలకతీతంగా లబ్ధిదారులకు అందించిన తమను ఎందుకు విధుల నుంచి తొలగిస్తున్నారంటూ బెళుగుప్పకు చెందిన వలంటీర్లు లింగప్ప, పవిత్ర, అనితమ్మ సోమవారం ఎంపీడీవో రామచంద్రను నిలదీశారు. మండలంలో ఐదుగురు వలంటీర్లను విధుల్లో నిర్లక్ష్యం వహించారనే కారణంతో మూడు రోజుల కిందట తొలగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. బెళుగుప్పలో ముగ్గురు, ఆవులెన్నలో ఎర్రమ్మ, వెంకటేశులును తొలగిస్తూ ఆదేశాలొచ్చాయని గ్రామ సెక్రెటరీల ద్వారా ఎంపీడీవో వీరికి సామాచారమందించారు. వీరు పని చేస్తున్న లబ్ధిదారులతో కలిసి కార్యాలయానికి వెళ్లి ఎంపీడీవోను నిలదీశారు. తమ పరిధిలో ఏమీ లేదని, ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావడంతో తొలగిస్తున్నట్లు ఎంపీడీవో వారికి సమాధానమిచ్చారు.

రైతును ముంచిన ప్రభుత్వం: సీపీఎం

ఉరవకొండ, జనవరి 1: వైసీపీ ప్రభుత్వం రైతులను నిలువునా ముంచిందని సీపీఎం నాయకులు విమర్శించారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రైతు సమస్యలపై ధర్నా నిర్వహించారు. మోకాళ్లపైన నిల్చొని నిరసన వ్యక్తం చేశారు. సీపీఎం నాయకులు మాట్లాడుతూ రైతులకు బీమా, పరిహారం వెంటనే ఇవ్వాలన్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు, పంటవేయని రైతులకు ఎకరాకు రూ.30వేలు ఇవ్వాలన్నారు. హంద్రీనీవా ద్వారా హెచ్చెల్సీ, జీబీసీ ఆయకట్టు పంట పూర్తయ్యే వరకూ సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మధుసూదన్, రంగారెడ్డి, మురళి, శ్రీనప్ప, వినోద్ కుమార్, వెంకటేశులు పాల్గొన్నారు.


తహసీల్దార్ కార్యాలయం ఎదుట మోకాళ్లపై నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

దేవదాయ శాఖ ఈఓ మృతి


నాగేంద్రప్రసాద్‌రావు (ఫైల్)

మడకశిర రూరల్ జనవరి 1: మడకశిర డివిజన్‌లో దేవదాయ శాఖ ఈఓగా పని చేస్తున్న నాగేంద్ర ప్రసాద్‌రావు సోమవారం మృతిచెందారు. వారు మాట్లాడుతూ 2021లో మడకశిర దేవదాయ శాఖ ఈఓ నాగేంద్రప్రసాద్ రావు బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. భక్తరహళ్ళి నరసింహస్వామి, జిల్లేడగుంట ఆంజనేయస్వామి గ్రూప్ దేవాలయాలతో పాటు హేమావతి సిద్ధేశ్వరస్వామి ఆలయ ఇన్‌చార్జిగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఆయన గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నారు. శనివారం ఆయన మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందారు. ఈయనకి భార్య, కూతురు ఉన్నారు.

కెనరా బ్యాంక్ | केनरा बैंक | Canara Bank | A Government of India Undertaking | Together We Can

కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గుల పోటీ | ఆంధ్రజ్యోతి | ABN

అనంతపురం:
వేదిక: ఆర్ట్స్ కళాశాల మైదానం, అనంతపురం
తేది: 07-01-2024, ఆదివారం
బుకింగ్ కొరకు: 9985410303, 9912737607
సమయం: ఉ॥ 9-00 గం॥లకు
శ్రీ వైకుంఠం ప్రభాకర్ చౌదరి అవే సంస్థ వ్యవస్థాపకులు
మాజీ ఎమ్మెల్యే, అనంతపురం అర్బన్.

హిందూపురం:
వేదిక: M.G.M.క్రీడా మైదానము, హిందూపురం
తేది: 06-01-2024, శనివారం
బుకింగ్ కొరకు: 9493422927, 9440323363
సమయం: ఉ॥ 9-00 గం॥లకు
NBK సేవా సమితి ట్రస్ట్ సహకారంతో బహుమతులు అందించువారు
శ్రీమతి నందమూరి వసుంధర దేవి
శ్రీ నందమూరి బాలకృష్ణ
ఎమ్మెల్యే, హిందూపురం.

మొదటి బహుమతి రూ.6000/-
రెండో బహుమతి రూ.4000/-
మూడో బహుమతి రూ.3000/-

కెనరా బ్యాంక్ Canara Bank Together We Can
కెనరా గృహ ఋణం 8.40% | సంతోషాల వసంతం, మీ ముంగిట | కెనరా వాహన ఋణం 8.70% | ప్రాసెసింగ్ మరియు డాక్యుమెంటేషన్ ఛార్జీలు మాఫీ
www.canarabank.com | 1800 1030

నిబంధనలు: మహిళలు మాత్రమే పాల్గొనాలి. చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి. ముగ్గు, రంగులు ఎవరికి వారే తెచ్చుకోవాలి. ముగ్గు వేయడానికి గరిష్ఠ సమయం 2 గంటలు

Powered By
AIMS INSTITUTES Peenya, Bangalore
PROGRAMMES OFFERED: MBA | MBA In France | PGDM | BBA | BBA (Aviation) | BCOM | MCOM | MFA (Financial Analysis) | DIPLOMA Swiss Professional Diplomas in Hospitality (Culinary / Food & Beverage / Rooms service) | BCA | MCA | BHM | MSW | PUC (PCMB/PCMC/CEBA)
AIMS Institutes: 1st Cross, 1st Stage, Peenya, Bangalore | AIMS Admissions Centre | +91 81500 01994 | www.theaims.ac.in/apply | admission@theaims.ac.in

Real Partner
SWARGASEEMA SUKETANA | DTCP APPROVED | KONDURG @SHADNAGAR (HYDERABAD) | TS RERA P014000006315
DTCP & RERA APPROVED PLOTS
Ph: 9849012500 | CALL US FOR FREE SITE VISIT

ఆంధ్రజ్యోతి సండే క్లాసిఫైడ్స్
బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర॥ 7382114647
AJA-150685

ఉచిత విద్యావకాశాలు
ఇంటర్‌పాస్ స్టూడెంట్స్‌కి Goverment colleges లో B.Sc (Nursing).B.Sc (MLT),BPT(ఫిజియోథెరపీ)GNM (Nursing) DMLT (ఇవి బెస్ట్ కోర్సు) నందు అడ్మిషన్లు జరుగుచున్నవి. ఫ్రీ ఎడ్యుకేషన్ మరియు కాలేజీలోనే హాస్టల్ వసతి కలదు.సంప్ర: జి.మురళి,అనంతపురం.సెల్: 9030661651
AJA-150686

జ్యోతిష్యము
జ్యోతిష్యము ఫోన్ ద్వారా నేర్చుకోండి ఇంటిలోనే ఉండి ఆదాయం సంపాదించండి, కాల్ చేయండి. సెల్ నెం: 9951415696
AJA-150496

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రత్యుత్తరించే ముందు తగిన రీతిలో విచారించి పూర్తిగా పరిశీలించుకోవాలని పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతికి ఎటువంటి సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన క్లెయిమ్స్‌కు, చట్టవ్యతిరేక మోసాలకు ప్రకటనదారులతో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీటీ



కాలవ శ్రీనివాసులుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, మదమంచి స్వరూప, రామలింగారెడ్డి, ఆలం వెంకట నరసానాయుడు





ఎస్ఎస్‌గేటు, అనంతపురంలోని అరవిందనగర్‌లో కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత



టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

నూతనోత్సాహం

ఆంధ్రజ్యోతి, న్యూస్ నెట్‌వర్క్ : కొత్త సంవత్సరం టీడీపీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా టీడీపీ నేతలు గృహాలు కార్యకర్తలు, అనుచరులు, అభిమానులతో కిటకిటలాడాయి. అనంతపురంలో మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, పీఏసీ చైర్మన్ పయ్యావుల కేశవ్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాల శ్రీరాం వెంకటాపురంలో టీడీపీ శ్రేణులు, అభిమానులు మధ్య ఘనంగా జరుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి అనంతపురంలోని తన నివాసం వద్ద దివ్యాంగులకు 25 మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ చేశారు. నాయీబ్రాహ్మణులకు సంబంధించి టీడీపీ మెనిఫెస్టోను ఆవిష్కరించారు. అలాగే టీడీపీ శింగనమల నియోజకవర్గం ఇన్‌చార్జి బండారు శ్రావణిశ్రీ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి, టీడీపీ జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి పర్వతినేని శ్రీధర్‌బాబు, రాష్ట్ర ఎస్సీసెల్ అధ్యక్షుడు ఎస్ఎస్ రాజు, ద్విసభ్యకమిటీ సభ్యులు ఆలంనరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆవుల క్రిష్ణయ్య, టీఎన్‌టీయూసీ జిల్లా అధికార ప్రతినిధి బాబయ్య, మాజీ జడ్పీటీసీలు వేణుగోపాల్, రామలింగా రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర గాండ్ల తెలికుల సాధికార సమితి కన్వీనర్ విశాలాక్షికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం కో-ఆపరేటివ్ అర్బన్‌బ్యాంకులో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. పాలకవర్గం సభ్యులు, అధికారులతో కలిసి స్థానిక శ్రీకృష్ణదేవరాయభవన్‌లో అర్బన్‌బ్యాంకు చైర్మన్ జేఎల్ మురళీధర్ కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఏడీసీసీ బ్యాంకులో చైర్‌పర్సన్ లిఖిత, మాజీ చైర్మన్ పామిడి వీరాంజినేయులు, సీఈఓ రాంప్రసాద్, జనరల్ మేనేజర్ సురేఖరాణి కేక్‌కట్ చేసి ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు. హెచ్చెల్సీ కాలనీలో జలవనరుల శాఖ కార్యాలయంలో సీఈ శ్రీనివాసులురెడ్డి కేక్‌కట్ చేశారు. హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ఎస్ఈ దేశేనాయక్, హెచ్చెల్సీ ఎస్ఈ రాజశేఖర్, ఇంజనీర్లు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు. సిద్దరాంపురం కొల్లాపురమ్మ దేవాలయ పూజారి సాకే శ్రీధర్, సాకే గంప్ప కేక్‌కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఇందులో మాజీ సర్పంచ్ అక్కులప్ప, ఎమ్మార్పీఎస్ రేకలకుంట రామాంజినేయులు, ఎంఎస్‌పీఎస్ కదిరప్ప, వీహెచ్‌పీఎస్ పెద్దన్న, సీపీఐ నారాయణస్వామి, సీపీఎం నల్లప్ప, ఏఐఎస్ఏ వేమన, ఎస్సీ ఎస్టీ సంఘా జేఏసీ సాకేహరి, మీనాక్షమ్మ ట్రస్ట్ రవికాంత్ రమణ పాల్గొన్నారు.



టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తికి శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నాయకులు



ఎంఎస్ రాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న శింగనమల టీడీపీ నాయకులు





కేశవ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ మేయర్ స్వరూప దంపతులు, చిన్నారితో ముచ్చటిస్తున్న కేశవ్



పర్వతనేని శ్రీధర్‌బాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న బీకేఎస్ నేతలు, కార్యకర్తలు



వక్ఫ్‌బోర్డు కమిటీ మాజీ సభ్యుడు కేఎం షకీల్ షఫికి శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నాయకులు రాయల్ మురళి, కాయగూరల లక్ష్మీపతి



అనంతపురం అర్బన్ బ్యాంకులో కేక్‌కట్ చేస్తున్న చైర్మన్ జేఎల్ మురళీధర్





మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరికి శుభాకాంక్షలు తెలుపుతున్న పార్టీ శ్రేణులు, అభిమానులు, నాయీబ్రాహ్మణుల మేనిఫెస్టోను విడుదల చేస్తున్న ప్రభాకర్ చౌదరి



ఏడీసీసీ బ్యాంకులో కేక్ కట్ చేస్తున్న చైర్‌పర్సన్, సిబ్బంది



జలవనరుల శాఖలో సీఈకి శుభాకాంక్షలు తెలుపుతున్న హంద్రీనీవా ఎస్ఈ దేశేనాయక్, హెచ్చెల్సీఎస్ఈ రాజశేఖర్,ఉద్యోగులు



బండారు శ్రావణిశ్రీకి శుభాకాంక్షలు తెలుపుతున్న శింగనమల మండల నాయకులు



టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



సాకే గంపన్నతో కలిసి కేక్ కట్ చేస్తున్న నాయకులు



ఆలం వెంకటనరసనాయుడుకు శుభాకాంక్షలు తెలుపుతున్న నార్పల టీడీపీ నాయకులు



మాజీ మంత్రి శైలజనాథ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు



అనంతపురంలో పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న సీపీఐ నాయకులు









కలెక్టరేట్‌లో కేక్ కట్‌చేస్తున్న కలెక్టర్ దంపతులు గౌతమి,రోహిత్, డీఐజీ అమ్మిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా ఎస్పీ అన్బురాజన్, వైద్యశాఖ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న డీఎంహెచ్ఓ ఈబీ దేవి మాజీ జడ్పీటీసీ రామలింగారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న బీకేఎస్ మండల టీడీపీ నేతలు

నిరుపేదలకు చీరల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న కేశవరెడ్డి, మాజీ జడ్పీటీసీ రామలింగారెడ్డి

బుక్కరాయసముద్రం, జనవరి 1: టీడీపీ మాజీ జడ్పీటీసీ రామలింగారెడ్డి తన జన్మదినం సందర్భంగా తన స్వగ్రామమైన సిద్దరాంపురం గ్రామంలో నిరుపేదలకు రూ. మూడు లక్షల విలువైన చీరలను సోమవారం పంపిణీ చేశారు. ఇందులో ద్విసభ్యకమిటీ సభ్యుడు ముంటిముడుగు కేశవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రామలింగారెడ్డి, తెలుగుయువత రాష్ట్ర అధికారి ప్రతినిధి దండుశ్రీనివాసులు, మండల కన్వీనర్ అశోక్ పాల్గొన్నారు. ఇంటి వద్ద మండలంలోని టీడీపీ నేతలు, కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేశారు. సునామీ యూత్ ఆధ్వర్యంలో బుక్కరాయసముద్రం ఆర్టీసీ బస్టాండ్ వద్ద 20 కేజీల కేకును కట్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి, కేశన్న, లక్ష్మినారాయణ, ఎస్ నారాయణస్వామి, వెంకటేశ్వరనాయుడు, ఆదినారాయణ, కుళ్లాయప్ప, దాసరి గంగాధర్, బెస్త నారాయణస్వామి, చెన్నమయ్య పాల్గొన్నారు.

మాలధారులకు అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, జనవరి 1: చెరువుకట్టపై వెలసిన సుబ్రహ్మణ్యస్వామి దేవాలయం వద్ద సోమవారం ప్రియాంక ఫుడ్ క్యాటరింగ్ నిర్వాహకుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో అయ్యప్ప, శివమాలధారులకు అన్నదానం నిర్వహించారు. తొలుత ఆలయంలో సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వెలుపల దాదాపు 1500 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో ప్రియాంక ఫుడ్ క్యాటరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన సేవలే లక్ష్యం

అనంతపురం క్లాక్‌టవర్, జనవరి 1: నూతన సంవత్సరం స్ఫూర్తితో ఖాతాదారులకు మెరుగైన, నాణ్యమైన, పారదర్శక సేవలు అందించడమే తమ లక్ష్యమని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఆర్ఎం శ్రీదేవి తెలిపారు. సోమవారం స్థానిక అంబేడ్కర్ రోడ్డులోని ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు ప్రాంతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్ఎం మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీజీబీ సీనియర్ మేనేజర్లు చైతన్య కృష్ణకుమార్, తారకరామకృష్ణ, శివకుమార్ పాల్గొన్నారు.

డ్యాన్స్‌షో అదరహో

అనంతపురం కల్చరల్, జనవరి 1: లలితకళాపరిషత్, జిల్లా డ్యాన్స్ మాస్టర్ల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం లలితకళా పరిషత్‌లో నిర్వహించిన డ్యాన్స్‌షో వీక్షకులతో అదరహో అనిపించుకుంది. కార్యక్రమానికి ఆర్డీటీ మహిళా సాధికారత విభాగం డైరెక్టర్ విశాల ఫెర్రర్, పరిషత్ ప్రధాన కార్యదర్శి గాజుల పద్మజ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డ్యాన్స్‌మాస్టర్లతోపాటు చిన్నారులు పాత, కొత్త సినిమా పాటలకు అదిరే స్టెప్పులతో ఉర్రూతలూగించారు. ప్రదర్శనానంతరం చిన్నారులకు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో పరిషత్ అధ్యక్షుడు వెంకట సుబ్బయ్య, పాప్‌చిక్ శ్రీధర్, సంగాల నారాయణస్వామి, రామగోవింద్ సాగర్, సురభి ఆనంద్, యాంకర్ రమేష్ పాల్గొన్నారు.





కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న విశాలా ఫెర్రర్, నృత్యం చేస్తున్న చిన్నారులు

అలరించిన గంధర్వ గానామృతం

అనంతపురం కల్చరల్, జనవరి 1: నూతన సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకుని పాతపాటల ప్రేమికుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం హౌసింగ్‌బోర్డులోని ఘంటసాల స్మారక మండపంలో నిర్వహించిన గంధర్వ గానామృతం అలరించింది. సంఘం అధ్యక్షుడు ఓబులదాస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్ఈ భాగ్యరాజు, ఈఈ మల్లికార్జునమూర్తి, జీవీ రామయ్య, శ్రీమన్నారాయణ, దుర్గాప్రసాద్, పాలసముద్రం నాగరాజు, సుధాకర్‌బాబు, మమేష్ స్వామి పాల్గొన్నారు.



పాటలు పాడుతున్న కళాకారులు

శిల్పారామంలో సంబరాలు

అనంతపురంరూరల్, జనవరి 1: మండలంలోని శిల్పారామంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. అమృత నృత్య కళానిలయం ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శివతాండవం, పౌర్ణమి, మహాప్రాణదీపం తోపాటు పలు సినిమా పాటలకు కళాకారులు నృత్య ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో ఏఓ క్రిష్ణప్రసాద్, కళాకారులు మైత్రీ, మోక్షిత, జోషిక, లిప్సి, భవిత, కోమల్ స్పందన, మాన్విత, ప్రవల్లి, భవన, ఐశ్వర్య, జస్విత, యక్షిత, జ్ఞాపిక, శ్రవంతి పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న కళాకారులు



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కొరేగావ్ భీమా యుద్ధ వీరులకు నివాళి

అనంతపురం సెంట్రల్, జనవరి 1: ఎస్సీ, ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద కొరేగావ్ భీమా యుద్ధ వీరులకు పలువురు సోమవారం నివాళులర్పించారు. వివిధ సంఘాల నాయకులు శ్రీరాములు, ఓబులేసు, సాకేహరి మాట్లాడుతూ.. ప్రజలకు దక్కాల్సిన హక్కులను హరించి, అరాచకాలను సృషించిన వారిపై జరిగిన కొరేగావ్ భీమా యుద్ధం.. నేటి పాలకులకు కనువిప్పు కలగాలన్నారు. ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలే లక్ష్యంగా రాష్ట్రంలో హత్యలు, అత్యాచారాలు, దాడులు జరుగుతున్నాయని వాపోయారు. ఐదేళ్లలో వేలాది కేసులు నమోదు అవుతున్నా అరాచకులను ప్రభుత్వం శిక్షణించడంలేదన్నారు. దీంతో నిత్యం బాధితుల సంఖ్య పెరుగుతోందని మండిపడ్డారు. ఇందులో నాయకులు శ్రీనివాసులు, నల్లప్ప, బీకేఎస్ ఆనంద్, పూసల హనుమంతు, రామకృష్ణ, ఓబిలేసు, ఈశ్వరయ్య, రాహుల్ పాల్గొన్నారు.

ముంటిమడుగు ఆర్థికసాయం

గార్లదిన్నె, జనవరి 1: మండలంలోని వివిధ గ్రామాల్లో పలువురి వివాహాలకు శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి రూ. 30వేలు ఆర్థికసాయం అందజేశారు. గార్లదిన్నె మంగళ భీముడి కుమారుడు కృష్ణ వివాహానికి రూ.10వేలు, తిమ్మంపేట చిన్నకుళ్ళాయప్ప కుమారుడు పరమేష్ వివాహానికి రూ.10వేలు, జంబులదిన్నెకు చెందిన నల్లప్ప కుమార్తె సునీత వివాహానికి రూ.10వేలు అందజేశారు.

ఘనంగా గణపతి హోమం

నార్పల, జనవరి 1: స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం ఘనంగా గణపతి హోమం నిర్వహించారు. ప్రధాన అర్చకుడు బ్రహ్మానందస్వామి ఈ హోమం నిర్వహించారు. అయ్యప్ప స్వామి మూలవిరాటుకు పంచామృతాభిషేకం, పుష్పలంకరణ, తదితర పూజలు, హోమాలు చేశారు.

ఎక్స్‌కవేటర్ దహనం

చెన్నేకొత్తపల్లి, జనవరి 1: మండలంలోని న్యామద్దల గ్రామంలో గాండ్లశివకు చెందిన ఎక్స్‌కవేటర్‌కు గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం తెల్లవారుజామున నిప్పుపెట్టారు. దురుద్దేశంతోనే గ్రామ సమీపంలో ఉంచిన తన వాహనానికి నిప్పుపెట్టారని బాధితుడు పోలీసులకు ఫిర్యాదుచేశాడు. తనకు రూ.లక్ష వరకు నష్టం వాటిల్లిందన్నారు. పోలీసులు సంఘటనస్థలాన్ని పరిశీలించారు.

కారు బోల్తా

గార్లదిన్నె, జనవరి 1: మండలంలోని ఎగువపల్లి గ్రామం సమీపంలో 44వ జాతీయ రహదారిపై సోమవారం సాయంత్రం టైర్ పగటడంతో కారు బోల్తా పడింది. బెంగుళూరుకు చెందిన మంజునాథ్, లత దంపతులు మంత్రాలయానికి కారులో వెళ్తుండగా.. ఈ ప్రమాదం జరిగింది. కారులోని దంపతులకు ఎలాంటి గాయాలూ కాలేదు.

165 కేసులు, 65 వాహనాల సీజ్

అనంతపురం సెంట్రల్, జనవరి 1: రోడ్డు భద్రతా నిబంధనలు ఉల్లఘించి ఆదివారం నుంచి సోమవారం వరకు వాహనాలు నడిపిన వారిపై మొత్తం 165 కేసులు నమోదు అయినట్లు జిల్లా ఎస్పీ అన్బురాజన్ సోమవారం తెలిపారు. అదేవిధంగా 65 వాహనాలు సీజ్ చేసినట్లు చెప్పారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

అనంతపురం కల్చరల్, జనవరి 1 : ఆంగ్ల నూతన సంవత్సరాదికి జిల్లావాసులు సోమవారం ఘనంగా స్వాగతం పలికారు. ప్రతి ఇంటా నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. ఉదయం నుంచి రాత్రి వరకూ జిల్లా అంతటా నూతన సంవత్సర సందడి కొనసాగింది. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లోనూ కేకులు కట్‌చేసి నూతన సంవత్సరాన్ని స్వాగతించారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా వివిధ ఆలయాల్లో ప్రత్యేక అలంకరణలు, విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లాకేంద్రంలో ఆర్ఎఫ్ రోడ్డులోని లక్ష్మీవెంకటేశ్వర దేవస్థానం, రామ్‌నగర్ వెంకటేశ్వర ఆలయం, రామచంద్రనగర్‌లోని షిర్డిసాయి ఆలయం, వేమన టెలిఫోన్ భవన్ ఎదురుగా సాయినాథమందిరం తదితర ఆలయాల్లో పూజాదులను గావించారు.





అనంతపురం రామ్‌నగర్‌లో వెంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్న భక్తులు


జీఆర్పీ ఎస్పీ చౌడేశ్వరికి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న డీఎస్పీ, సీఐలు (గుంతకల్లు)


వెంకటశివుడు యాదవ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న బండారు ఆనంద్ (గుంతకల్లు)


నరసానాయుడుకు శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నాయకులు (పుట్లూరు)


కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు (యాడికి)


కళ్యాణదుర్గంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఉన్నం హనుమంతరాయ చౌదరి


శ్రీధర్ చౌదరికి శుభాకాంక్షలు చెబుతున్న టీడీపీ నాయకులు (కూడేరు)


జేసీ అశ్మిత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ లీగల్ సెల్ జిల్లా కార్యదర్శి అనిఫ్, టీడీపీ కౌన్సిలర్ రేష్మాపర్వీన్

వేడుకగా న్యూ ఇయర్

ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పలు పార్టీల మండల నాయకులు, అభిమానులు వారి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. భారీ గజమాలలతో సన్మానించారు. వారితో కేక్ కట్ చేయించారు. అనంతరం అక్కడున్న వారికి స్వీట్లు పంచి పెట్టి పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్నతోద్యోగులు కిందిస్థాయి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

- ఆంధ్రజ్యోతి, న్యూస్‌నెట్‌వర్క్


గుంతకల్లులో సీపీఐ కార్యాలయంలో కేక్‌ను కట్ చేస్తున్న జగదీష్


గుంతకల్లులో కేసీ హరికి శుభాకాంక్షలు తెలుపుతున్న కళాశాల అధ్యాపకులు

ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రం ఏర్పాటు

యాడికి, జనవరి1: మండలకేంద్రంలో చవ్వా ఆదినారాయణరెడ్డి ట్రస్ట్ పేరుతో టీడీపీ నాయకుడు చవ్వా గోపాల్‌రెడ్డి ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రంను సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువతీ, యు వకులు వివిధ కంప్యూటర్ కోర్సులను ఇక్కడ ఉచితంగా అభ్యసించవచ్చునన్నారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రంను ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

బలిజ సంఘం పట్టణ అధ్యక్షుడి ఎంపిక

గుత్తి,జనవరి1: బలిజ సంఘం పట్టణ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన శ్రీకరం హరినాథ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక బలిజ సంఘం కార్యాలయంలో సోమవారం బలిజ కులస్థుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడిగా శ్రీకరం హరినాథ్, ప్రధాన కార్యదర్శిగా గురుప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు.

నిందితుడి అరెస్ట్

తాడిపత్రిటౌన్, జనవరి1: పట్టణంలోని శివాలయంరోడ్డులో నివాసం ఉంటున్న వెంకటరమణపై రెండురోజులక్రితం పోరాటకాలనీకి చెందిన రమేష్ బీరుబాటిల్‌తో దాడిచేసిన కేసులో సోమవారం నిందితున్ని నంద్యాలరోడ్డులో అరెస్ట్ చేశామని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. గతంలో వెంకటరమణ అనే వ్యక్తి రమేష్ వద్ద కొంత మొత్తం అప్పుగా తీసుకున్నాడు. అప్పు చెల్లించాలని రమేష్ ఒత్తిడి తీసుకువచ్చాడు. చెల్లిస్తానని చెప్పినా వినకుండా వెంకటరమణపై బీరుబాటిల్‌తో దాడిచేసి గాయపరిచాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి నిందితున్ని అరెస్ట్‌చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కొండాపురంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర


పథకాలను వివరిస్తున్న అధికారులు

పుట్లూరు, జనవరి1: మండలంలోని ఏ. కొండాపురం గ్రామంలో సోమవారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. ఈఓఆర్‌డీ ఆనంద్ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో టీడీపీ సర్పంచు వనజాక్షి, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని యువకుడికి గాయాలు

తాడిపత్రిటౌన్, జనవరి1: మండలంలోని సజ్జలదిన్నె గ్రామ సమీపంలో సోమవారం రాత్రి లారీ ఢీకొన్న సంఘటనలో గదర గుట్టపల్లికి చెందిన రసూల్ గాయాలపాలయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాలమేరకు రసూల్ వ్యక్తిగత పనినిమిత్తం ద్విచక్రవాహనంలో తాడిపత్రికి వచ్చి అనంతరం స్వగ్రామానికి బయలుదేరగా సజ్జలదిన్నె గ్రామసమీపంలోకి రాగానే లారీ ఢీకొనడంతో గాయాలపాలయ్యాడు. చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నాడు గోదాముల నిర్మాణానికి పెద్దపీట: కాలవ


సెల్ఫీ దిగుతున్న కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, జనవరి 1: రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను భద్రపరచి గిట్టుబాటు ధరలు ఉన్నప్పుడు అమ్ముకోవడానికి వీలుగా టీడీపీ పాలనలో గోదాములను నిర్మించామని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తన 50 వారాల సెల్ఫీ చాలెంజ్‌లో భాగంగా సోమవారం ఆయన రాయదుర్గంలో మార్కెట్‌యార్డ్ గోదాము వద్ద తన 38వ సెల్ఫీ దిగారు. తెలుగుదేశం పాలన కాలంలో రైతుల కోసం పట్టణంలో రూ. 90 లక్షలు, డీ.హీరేహాళ్ లో రూ. 90 లక్షలతో గోదాములను నిర్మించామన్నారు. రైతులు వారి ఉత్ప త్తులను దాచుకుని మంచి ధర పలికినపుడు వాటిని అమ్ముకోవడానికి నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో గోదాములను నిర్మించామని తెలిపారు. ఆ గోదాముల్లో నిల్వ చేసిన ఉత్పత్తులపై తక్షణ రుణ సదుపాయం గతంలో టీడీపీ ప్రభుత్వం కల్పించిందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో వీటిని నెలకొల్పామన్నారు. రైతులకు సొంతంగా ఉత్పత్తులను నిల్వ చేసుకునే సౌకర్యం ఉండదని, ప్రైవేటు గోడౌన్లలో అధిక ధరలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అందువల్ల వారు ప్రైవేటు వ్యాపారులకు ఉత్పత్తులను అమ్ముకుంటూ, సకాలంలో డబ్బులు అందక మోసాలకు గురవుతున్నారన్నారు. నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో రైతు సంక్షేమం విస్మరించడంతో పాటు వ్యవసాయం పట్ల అత్యంత బాధ్యతా రహితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.

కణేకల్లు బియ్యానికి భలే డిమాండ్

సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న కొనుగోలుదారులు


రైసుమిల్లుల్లో నిల్వ ఉన్న బియ్యం సంచులు

కణేకల్లు, జనవరి1: జిల్లాలో నాణ్యమైన బియ్యం ఉత్పత్తి చేసే ప్రాంతంగా కణేకల్లుకు మంచి పేరు ఉండడంతో ఇక్కడి బియ్యానికి మంచి డిమాండ్ ఉంది. సుదూర ప్రాంతాల నుండి కొనుగోలుదారులు ఇక్కడకు వచ్చి బియ్యాన్ని తీసుకెళుతున్నారు. జిల్లాలోని అనంతపురం, తాడిపత్రి, కళ్యాణదుర్గం, గుంతకల్లు, రాయదుర్గం, ఉరవకొండ, కూడేరు, బెళుగుప్ప, ధర్మవరంతో పాటు అనేక ప్రాంతాల నుండి ఇక్కడి బియ్యాన్ని కొనుగోలు చేసేందుకు వినియోగదారులు వస్తున్నారు.

12 రైస్‌మిల్లుల్లో ఉత్పత్తులు

హెచ్చెల్సీ ఆయకట్టు కింద ఈ ప్రాంతంలో వరిధాన్యం విరివిగా పండుతుంది. దీంతో దాదాపు ఇక్కడ ఉన్న 12 రైస్‌మిల్లులు ఏర్పాటు చేశారు. పలువురు రైతులతో పాటు వ్యాపారస్తులు వరిధాన్యాన్ని తెచ్చి ఇక్కడ రైస్‌మిల్లులలో ఆడించి బియ్యంగా రూపొందిస్తున్నారు. అనంతరం వీటిని కొనుగోలుదారులకు విక్రయిస్తున్నారు.

నాణ్యమైన బియ్యంగా పేరు

ఈ ప్రాంతంలోని నేలలు వరిపంట పండించడానికి మాత్రమే పనికి వస్తుండటంతో కణేకల్లు, బొమ్మనహాళ్ మండలాలలోని దాదాపు 22 వేల ఎకరాలలో రైతులు వరిని పండిస్తున్నారు. ఇక్కడ పండించిన వరిని రైస్‌మిల్లులలో నూర్పిడి చేస్తుండగా నాణ్యమైన బియ్యం తయారవుతున్నాయి. దీంతో అనేక ఏళ్లుగా కణేకల్లు బియ్యానికి మార్కెట్‌లో మంచి పేరుంది.

పెరిగిన బియ్యం ధరలు

గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది వరి ధరలతో పాటు బియ్యం ధరలు కూడా పెరిగాయి. ప్రస్తుతం వరి క్వింటా రూ.3,100 పలుకుతుండగా, బియ్యం ధరలు క్వింటా రూ. 4,900 నుండి రూ. 5100 వరకు పెరిగాయి. గతంలో బియ్యం ధరలు కేవలం రూ. మూడువేల నుంచి రూ. 3,500 వరకు ఉండగా ఈ సంవత్సరం వరిపంట విపరీతమైన ధరలు పెరగడంతో బియ్యం ధరలు కూడా పెరిగాయి.

వేలాది మందికి ఉపాధి

ఈ ప్రాంతంలో వరి సాగు, బియ్యం తయారీ వల్ల వేలాదిమంది ఉపాధి పొందుతున్నారు. రైస్‌మిల్లుల్లోని హమాలీలతో పాటు వాహనదారులు, కూలీలు, ఇలా అనేక మంది సీజన్‌లో ఉపాధి పొందుతున్నారు.

జనవరిలో ధర మరింత పెరిగే అవకాశం

కర్ణాటకలో ఇప్పటికే బియ్యం ధరలు పెరుగుతుండటంతో జనవరిలో ఇక్కడ బియ్యం ధరలు కూడా మరింత పెరిగే అవకాశాలున్నట్లు వ్యాపార వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. దీంతో అనేకమంది కొనుగోలుదారులు మిల్లులకు చేరుకుని బియ్యం కొనుగోలు చేసి నిల్వ ఉంచుకుంటున్నారు. దీంతో మిల్లులన్నీ కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి.

ఏళ్లుగా ఇక్కడే కొనుగోలు



మేము అనేక ఏళ్లుగా కణేకల్లు ప్రాంతంలోని బియ్యాన్ని కొనుగోలు చేసుకొని ఇంట్లో వండుకుంటున్నాం. కొన్ని సార్లు ఇతర ప్రాంతాల నుండి బియ్యం తెచ్చుకున్నా అవి రుచించకపోవడంతో ప్రతి ఏడాది కణేకల్లుకు వచ్చి బియ్యాన్ని కొనుగోలు చేసి ఏడాదిపాటు ఇంటిల్లిపాది వండుకుని తింటున్నాం.

- పామన్న, గుంతకల్లు

నాణ్యంగా ఉంటాయి



కణేకల్లు బియ్యం ఎలాంటి కల్తీ లేకుండా నాణ్యంగా ఉంటుండటంతో మేము ఇక్కడకు వచ్చి కొనుగోలు చేస్తున్నాం. మాతో పాటు అనేకమంది కణేకల్లు బియ్యం కావాలని కోరుకుంటుండటంతో ప్రతి ఏడాది బియ్యాన్ని తీసుకెళ్తున్నాం. క్వింటా బియ్యానికి రవాణా ఖర్చు రూ.200 అవుతున్నా ఇక్కడి బియ్యాన్నే కొంటున్నాం.

- నందకుమార్, తాడిపత్రి

వైభవంగా అయ్యప్ప రథోత్సవం


పూలరథాన్ని ఊరేగిస్తున్న అయ్యప్ప మాలధారులు

బొమ్మనహాళ్, జనవరి 1: మండలంలోని నేమకల్లు గ్రామంలో సోమవారం సాయంత్రం అయ్యప్ప పూల రథోత్సవం వైభవంగా జరిగింది. అయ్యప్ప మాలధారులు ఉదయం అయ్యప్పస్వామికి అభిషేకం చేయించి 18 మెట్లు అలంకరణ చేసి భజనలు చేశారు. సాయంత్రం పూల రథోత్సవాన్ని ఊరేగించారు. కార్యక్రమంలో సర్పంచ్ పరమేష్, టీడీపీ నాయకుడు గాలి బసప్ప, మాజీ ధర్మకర్తలు వన్నూరుస్వామి, శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

బుగ్గ రామలింగేశ్వరునికి విశేష అలంకరణ



తాడిపత్రిటౌన్, జనవరి1: పట్టణంలోని బుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని స్వామివారిని వెండికవచంతో విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. నూతన సంవత్సరం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.

జీడిపల్లిలో నీటి నిల్వ 0.840 టీఎంసీలు

బెళుగుప్ప, జనవరి 1 : మండలంలోని జీడిపల్లి రిజర్వాయరులో ప్రస్తుతం 0.840 టీఎంసీల నీరు నిల్వ వున్నట్లు హంద్రీనీవా అధికారులు సోమవారం తెలిపారు. రిజర్వాయరుకు ఇన్‌ఫ్లో 412 క్యూసెక్కులుండగా ఔట్‌ఫ్లో 481 క్యూసెక్కులు ఉన్నట్లు వారు తెలిపారు.

అనాథ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ


విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న దాతలు

కణేకల్లు, జనవరి 1: మండలంలోని కణేకల్లు క్రాసింగ్‌లోని ఆర్డీటీ ఆవరణలో ఉన్న అనాథ విద్యార్థులకు కణేకల్లుకు చెందిన చెన్నకేశవ రైస్‌మిల్ యజమానులు పుస్తకాలు, పండ్లు, బ్రెడ్లు, దుప్పట్లు అందజేశారు. పట్టణంలోని పలువురు అనాథలకు, వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. సాటివారిని ఆదుకోవాలని ఈ కార్యక్రమం నిర్వహించినట్లు రైస్‌మిల్ యజమానులు శ్రీకాంత్, చెన్నకేశవ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, కిశోర్, రాము పాల్గొన్నారు.

అయోధ్య శ్రీరాముని అక్షింతల శోభాయాత్ర


అక్షింతలను తీసుకెళుతున్న భక్తులు

కుందుర్పి, జనవరి 1: అయోధ్య శ్రీరాముని అక్షింతలు సోమవారం ఆయన భక్తులు, అయ్యప్ప స్వామి మాలాధారులు, కుందుర్పి రామస్వామి దేవాలయం నుండి అప్పిలేపల్లికి పాదయాత్ర చేసుకుంటూ తీసుకు వెళ్లారు. అక్షింతలు గ్రామానికి చేరిన వెంటనే గ్రామ ప్రజలు, పెద్దలు పాల్గొని భజన చేసుకుంటూ పురవీధుల్లో తిరిగి రామస్వామి గుడిలో పూజ నిర్వహించారు. తర్వాత ఆంజనేయస్వామి దేవాలయానికి అక్షింతలను చేరవేశారు. కార్యక్రమంలో డీలర్ రామాంజినేయులు, వడ్డే కిష్టప్ప, శివశంకర్, గంగాధర, వెంకటేష్, వీరేష్, లోకేష్, బాబు, హరి, గోపి, తిమ్మప్ప పాల్గొన్నారు.

నేడు శ్రీరాముని అక్షింతల పంపిణీ

తాడిపత్రిటౌన్: అయోధ్యరామ జన్మభూమి పుణ్యతీర్థ అక్షింతలు పట్టణానికి వచ్చాయి. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలోని పలు ఆలయాల వద్ద పవిత్రమైన అక్షింతలను భక్తులకు అందించనున్నారు. ప్రతి ఒక్కరూ అక్షింతలను తీసుకొని వెళ్లాలని కమిటీ సభ్యులు కోరారు.

ఎస్ఎస్‌జీఎస్ డిగ్రీ కళాశాల వెబ్‌సైట్ ప్రారంభం

గుంతకల్లుటౌన్, జనవరి 1: పట్టణంలోని శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో సోమవారం నూతన వెబ్‌సైట్‌ను కరస్పాండెంట్ కేసీ హరి, ప్రిన్సిపాల్ గోపాల్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. వెబ్‌సైట్ ద్వారా కళాశాల సమాచారం గురించి విద్యార్థులు తెలుసుకోవడం సులభం అవుతుందన్నారు. వెబ్‌సైట్‌లో అడ్మిషన్ల వివరాలు, పరీక్షల వివరాలు, ఇతర సమాచారం తెలుసుకోవచ్చాన్నారు. కార్యక్ర మంలో కళాశాల అధ్యాపకులు బీ కృష్ణయ్య, రాకేష్, నటరాజ్, సురేష్, గోపి, శ్రీనివాసులు, వెంకటేశులు, సూపరింటెండెంట్ రఘు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి: సీపీఐ

గుంతకల్లుటౌన్, జనవరి 1: అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోవిందు పేర్కొన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 21రోజుల నుంచి అంగన్‌వాడీలు, ఏడు రోజుల నుంచి మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేకపోవడం దారుణమన్నారు. ఈనెల 3న మున్సిపల్ పారిశుధ్య కార్మికులు జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టనున్న సమ్మెకు సీపీఐ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. సమావేశంలో వీరభద్రస్వామి, మహేష్, రాము రాయల్, ఎస్ఎండీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు భూమి పట్టాల పంపిణీ

యాడికి, జనవరి1: 8వ విడత భూమి పట్టాల పంపిణీని మంగళవారం మధ్యాహ్నం యాడికిలోని సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు తహసీల్దార్ రాజ్‌కుమార్ తెలిపారు. కలెక్టర్ ఆదేశాలమేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని 32మంది రైతులకు 41.90 ఎకరాల భూములకు సంబంధించి పట్టాలు పంపిణీ చేస్తామని తెలిపారు.

వ్యక్తిపై దాడి

పుట్లూరు, జనవరి1: మండలంలోని ఎల్లుట్ల గ్రామంలో ఆదివారం రాత్రి మహేంద్ర అనే వ్యక్తిపై భార్గవ్‌తోపాటు మరో ముగ్గురు కలిసి కట్టెలతో దాడిచేశారని పోలీసులు తెలిపారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని జరిపిన వేడుకల్లో మద్యం మత్తులో వీరి మధ్య వాగ్వాదం జరగడంతో మహేంద్రపై దాడి చేసి గాయపరిచారు. బాధితుని ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.


రాయదుర్గంలో గడ్డి తింటూ నిరసన తెలుపుతున్న మున్సిపల్ ఉద్యోగులు


గుత్తిలో సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులు

ఏడోరోజూ అదే వేడి

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం ఏడో రోజు కొనసాగింది. గుత్తిలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులుకు పుష్పగుచ్ఛం అందజేసి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. రాయదుర్గంలో గడ్డి తింటూ నిరసన తెలిపారు. గుంతకల్లులో మున్సిపల్ కార్యాలయం ఎదుట ఒంటి కాలిపై నిలబడి చేతులు జోడించి నమస్కారం చేస్తూ నిరసన తెలిపారు. తాడిపత్రిలోనూ సమ్మె కొనసాగింది. సమ్మెకు సీపీఎం నాయకులు సంఘీభావం తెలిపారు.

- ఆంధ్రజ్యోతి, న్యూస్‌నెట్‌వర్క్


తాడిపత్రిలో నిరసన తెలుపుతున్న కార్మికులు


గుంతకల్లులో ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు


గుంతకల్లులో కబడ్డీ ఆడుతున్న అంగన్‌వాడీలు


ఉరవకొండ దీక్షల్లో కూర్చున్న అంగన్‌వాడీలు, సీపీఎం నాయకులు


గుత్తిలో సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు


అంగన్‌వాడీలకు సంఘీభావం తెలుపుతున్న రిటైర్డ్ ఎన్‌జీఓలు

కొనసాగిన ఆందోళన

తమ డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె సోమవారం కొనసాగింది. గుంతకల్లులో మున్సిపల్ కార్యాలయం ఎదురుగా అంగన్‌వాడీ వర్కర్లు కబడ్డీ ఆడుతూ నిరసన తెలిపారు. వీరికి సీఐటీయూ, వామపక్షాలు మద్దతు తెలిపాయి. తాడిపత్రిలో రిటైర్డ్ ఎన్‌జీఓ ఉద్యోగులు అంగన్‌వాడీల సమ్మెకు సంఘీభావం తెలిపారు.

- ఆంధ్రజ్యోతి, న్యూస్‌నెట్‌వర్క్


రాయదుర్గంలో ...


బెళుగుప్పలో నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు


యాడికిలో సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు


విడపనకల్లు పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న అంగన్‌వాడీలు